


### అర్జీలు పునరావృతం

# కావొద్దు



**ఏలూరు –నవభూమి:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో జేసీ ధాత్రిరెడ్డి, డీఆర్వో పుష్పమణి, ఆర్డీవో ఖాజావలీ, డీఆర్‌డీఏ పీడీ విజయ్‌రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భాస్కరరావు తదితరులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యమైన పరి ష్కారం చూపాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా అధికారులు గ్రీవెన్స్‌కు తప్పక హాజరు కావాలని స్పష్టం చేశారు. వేదిక వద్దకు వెళ్లలేని వృద్ధులు, దివ్యాంగులను కిందనే ప్రత్యేకంగా వీల్‌చైర్‌లో కూర్చోబెట్టి వారివద్దకే వెళ్లి కలెక్టర్ వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు సిఫార్సు చేశారు.వడ్డీల పేరిట వేధిస్తే చట్టరీత్యా చర్యలు జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీలతో పేరుతో అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో 54 ఫిర్యాదు లను స్వీకరించారు. వాటి పరిష్కారం కోసం సంబంధిత స్టేష న్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడు తూ జిల్లాలో ప్రజలు తమ కుటుంబ అవసరాల నిమిత్తం ఇతరుల వద్ద నుంచి డబ్బులు తీసుకునే సమయంలో జాగ్ర త్తలు పాటించాలన్నారు. ముంబై, ఢిల్లీ, కోల్‌కత్తా, చెన్నై నుంచి సీబీఐ అధికారులమంటూ, పోలీసు అధికారుల మంటూ ఫోన్లు చేసి మీరు మత్తు పదార్థాలు సరఫరా చేశా రనో, డబ్బులు హవాలా రూపంలో మార్పులు చేశారని దాని పై కేసులు నమోదు చేశామని బెదిరింపు కాల్స్ చేస్తున్నా రన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాంటి ఫోన్లు వస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు గాని సైబర్ సెల్ 1930కి సమాచారం అందించాలన్నారు. కాగా ఫిర్యాదు దారులకు శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయగా ఎస్పీ భోజన వడ్డన చేశారు. కాల్‌మనీ బాధితులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే చంటి కాల్ మనీ బాదితులను అన్నివిధాల ఆదుకుని అండగా ఉంటామని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. కాల్‌మనీ బాధితులతో కలిసి ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్‌కు అన్ని ఆధారాలను అందించి సోమవారం ఫిర్యాదు చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవా లని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాల్‌మనీ బాధితులు ఎవరూ డబ్బులు కట్టాల్సిన అవసరం లేదన్నారు. ఏలూరులో కలకలం సృష్టించిన కాల్‌మనీ వ్యవహారంపై దృష్టి సారించామని, బాధితులకు న్యాయం చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులను అడ్డుపెట్టుకుని వడ్డీ వ్యాపారులు రెచ్చిపోయారన్నారు. కొంత మంది పేదలపై కోర్టుల్లో కేసులు వేశారని, టీడీపీ లీగల్ సెల్ ద్వారా బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఏలూరులో అధిక వడ్డీల పేరుతో వేధించే వారిని ఉక్కుపాదంతో అణచివేయాలని ఎస్పీకి సూచించినట్టు తెలిపారు. మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, అమరావతి అశోక్, టీడీపీ నాయకులు ఉన్నారు. తొలుత బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ ఎస్పీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.

### సమస్యల పరిష్కారంలో అధికారులు

# ముందుండాలి



**దెందులూరు, –నవభూమి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. తహసీల్ధార్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, మరి కొందరు అధికారులు మాత్రమే హాజరు కావడంతో సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే స్వయంగా ఫోన్‌చేసి కార్యక్రమానికి రాకపోతే సహిం చేది లేదన్నారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలన్నారు. పలువురి నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిష్క రించాలని సంబంధిత అధికారులకు సూచించారు. యిప్పిలి వెంకటేశ్వరావు, సంపంగి వేణుగోపాల తిలక్, పెనుబోయిన మహేశ్ యాదవ్, షేక్ జహీర్ అహ్మద్, దాసే శ్రీను, తదితరులు పాల్గొన్నారు అనంతరం కొవ్వలి గాంధీ నగర్‌లోని బీసీ బాలుర వసతి గృహన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీంచారు. మరుగుదొడ్లు, వంటశాల పరిసరాలను పరిశీలించారు. వసతి గృహం అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరగతుందన్నారు. వార్డెన్ సత్యనా రాయణను పిల్లలకు మరింత శుభ్రతతో రుచిగా భోజనం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని చింతమనేని ఆదేశించారు. వారి వెంట టీడీపీ నాయకులు వెలమాటి అనిల్, కసూకూర్తి రామకృష్ణ తదితరులు ఉన్నారు.వైద్యుల రక్షణకు చర్యలు : ఎమ్మెల్యే రోషన్‌కుమార్ లింగపాలెం: ఆసుపత్రిలో రాత్రి వేళ పనిచేసే వైద్యుల రక్షణకు ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. ధర్మాజిగూడెం పీహెచ్‌సీలో అర్ధరాత్రి తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు, చుట్టూ లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసు పత్రిలో చికిత్సపొందుతున్న రోగులను వైద్య సేవలపై ఆరా తీశారు. వారికి వైద్యఖర్చుల నిమిత్తం కొంత నగదు అందజేశారు. ఆయనతో పాటు గారపాటి నాగబుద్ధవరప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.పోలీసులు శాంతిభద్రతలను పరిరక్షించాలి కామవరపుకోట: శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. జలపావారి గూడెం రహదారి విషయమై సోమవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. బా?ధితులు తడికలపూడి పోలీసులను ఆశ్రయించారు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే రోషన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎస్ఐ చిన్నారావుతో చర్చించి నిందితులపై కేసు నమోదు చేయాలన్నారు.

## మింగుడు పడని ముద్ద



3

## అక్రమ లే ఆవుట్ పనులను వెంటనే ఆపండి:సిపిఎం



2

## ఉప్పలగుప్తం స్మశాన వాటిక రూపురేఖలు మార్పు



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మెయిన్ రోడ్ లో ఉన్న శస్మాను వాటిక మంగళవారం ఉపాధి హామీ పథకం ద్వారా రూపు రేఖలు మారుతున్నట్లు కూటమి గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం వెంకటకృష్ణ, చిక్కం కాసు, ప్రాంగణం చేరుకొని గత ప్రభుత్వం వైసిపి వైఫల్యం చెందిన మొక్కలు, వివిధ రకాల చెత్త, దగ్గరుండి తొలగించడం జరిగింది, త్వరలో విద్యుత్ అలంకరణతో మౌలిక వసతులు కల్పించడం కూటమి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని కొనియాడు

## బియ్యం దుప్పట్ల పంపిణీ



**ఉప్పలగుప్తం (నవ భూమి)** ఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామం బెస్తాయిపేటలో సర్ జాన్సీరోస్ డాటర్స్ అఫ్ చారిటి శాంతినగర్ అమలాపురం వారిచే 50 కుటుంబాలవారికి బియ్యం దుప్పట్లు పంచారు. బెస్తాయిపేటలోగల ఆర్సిఎమ్ చర్చి పాస్టర్ బుంగ పౌలు గారు ఆహ్వానం మేరకు ఇక్కడ పేదలకు సిస్టర్ బల్మీనా సిస్టర్ జన్మలిత ఎంపీటీసీ కొంకి ఏడుకొండలు మరియు గ్రామ పెద్దలు చేతులు మీదుగా వీటిని పంచారు.

## కొండ్లపూడిలోని శ్రీనికేతన్ హైస్కూల్లో స్వచ్ఛహిత సేవా కార్యక్రమం

**నెల్లూరు,అక్టోబర్ 1,(నవభూమి)::**ప్లాస్టిక్ భూతం ఈ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్నదని.. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కవర్లను వాడకుండా నిషేధించాలని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కె.శ్యాందన్ పేర్కొన్నారు.నెహ్రూ యువకేంద్ర,పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నెల్లూరు రూరల్ కొండ్లపూడిలోని శ్రీనికేతన్ హైస్కూలు నందు స్వచ్ఛ స్వచ్ఛహిత సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్కూలు పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీనివాసులు, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు,ఉపాధ్యాయులు పద్మావతి,హరి కుమార్,సురేష్,హరి,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






### అక్రమ లే ఆవుట్ పనులను వెంటనే

# ఆపండి:సిపిఎం





**మాడుగుల అక్టోబర్ 2 నవభూమి**



మాడుగుల నియోజక వర్గం కె కోటపాడు మండలం ఆర్లి గ్రామపంచాయతీ పరిదిలో విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (విఎంఆర్డిఎ) నుంచి పూర్తి అనుమతులు పొందకుండానే వైభవ్ హేబిటేట్స్ 46.62 ఎకరాల్లో అక్రమంగా లే-అవుట్ పనులు చేపడుతుందని దీన్ని వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు. మంగళవారం లేఆవట్ ప్రాంతాన్ని పరిశీంచిన అనంతరం అయిన మాట్లాడుతూ వైభవ్ లే ఆవట్ యాజమాన్యం 18.26 ఎకరాల్లో లే-అవుట్ వేసుకునేందుకు అనుమతులు తెచ్చుకొని మిగిలిన భూమిలో అక్రమంగా శరవేగంగా లేఅవుట్ పనులు చేసెస్తున్నారని తెలిపారు. పలుకు బడి కల్గిన వైభవ్ యాజమాన్యం జోలికొస్తే వెళ్ల డానికి రెవెన్యూ, విఎంఆర్డిఎ, అధికారులు భయ పడుతున్నారని తెలిపారు.వెంటనే లే ఆవట్ పనులు ఆపి ధర్యాప్తు చేయాలని డిమాండ్ చేసారు.చదును చేస్తున్న భూమిలో ఎన్ని ఎకరాలకు భూమి వినియోగం చేస్తున్నారు.భూమార్పిడి పన్ను ప్రభుత్వానికి చెల్లించారా లేదా అన్న విషయాలు బయట పెట్టడం లేదన్నారు.అటు రెవెన్యూ అధికారుల నుంచి ఇటు వైభవ్ లే-అవుట్ ప్రతినిధుల వరకు ఎవరూ స్పందించడం లేదన్నారు.ఆర్లి పంచాయతీ లోని సర్వే నెంబర్ 84/4, 84/5, 88 లో 46.62 ఎకరాల్లో లేఅవుట్ పనులు జరుగుతున్నాయ ని తెలిపారు.దీంట్లో విఎంఆర్డిఎ నుంచి 84/5, 88 లో 18.26 ఎకరాలకు మాత్రమే ఎల్పి నెంబరు 72/2003/1167 ఇచ్చారని మిగిలిన భూముల్లో లే అవుట్ పనులు జరుగుతున్న 46.62 ఎకారాల్లో అంతా అక్రమ లే-అవుట్ నని తెలిపారు. దినికి రోడ్లు వేయడానికి ఆర్లి గ్రామం లోని కొండ కింది భాగం లోని రోడ్డుకు అను కొని వున్న స్టీల్ ప్లాంట్ కు చెందిన భూముల నుంచి అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపట్టి తరలిస్తున్నారని తెలిపారు. ప్రతి రోజు వందల ట్రాక్టర్లతో గ్రావెల్ తరలిస్తున్న పైనుంచి వస్తున్న ఒత్తిళ్లతో తమకు ఏమి తెలియదన్నట్లు రెవెన్యూ అధికారులు కళ్ళు మూసుకొని పక్కకు తప్పించుకొని వెళ్లిపోతున్నారని తెలిపారు.వైభవ్ యాజమాన్యం కోంత మంది బడాబాబు లను తమ గుప్పిట్లో




పెట్టుకోవడంతో అక్రమ లే-అవుట్ అడ్డు చెప్పేవారు లేకుండా పోయారని తెలిపారు.ఆర్లి గ్రామం నుంచి లే అవుట్ వరకు ప్రభుత్వ రోడ్డులో వెడల్పు అయిన బీటి రోడ్ నిర్మించు కున్నారని తెలిపారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా లే-అవుట్లోకి ప్రవేశించడానికి ముందున్న సర్వే నెంబరు 299/555 14.50 2, 84/15 24.30 2 3 38.80 సెంట్లు ప్రభుత్వ భూమికి అనుమతులు పొంది , ఈ 38.80 సెంట్లు కు వైభవ్ యాజమాన్యం చెల్లించిన ధర కూడా రెవెన్యూ అధికారులు అత్యంత రహస్యంగా ఉంచారని తెలిపారు.వైభవ్ లే ఆవట్ కు కొంత మేరకు ప్రభుత్వ భూమి ఇచ్చినట్లు అదికారులు చెబుతున్న ఏ ధరకు ఇచ్చారని సమాచారం మాత్రం తమ వద్ద లేదని రెవెన్యూ అధికారులు తప్పించు కుంటున్నారనీ తెలిపారు.వైభవ్ హేబిటేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వేస్తున్న లే-అవుట్లో చెట్లు కొట్టడానికి ఎటువంటి అనుమతులు తీసుకోలేదని తెలిపారు.లే అవుట్లో చెట్లు ఉన్నప్పటికీ అనుమతులు తీసుకోకుండానే తొలగించిన చేట్లు ఉన్న ప్రాంతమంతా గ్రావెల్ తో నింపెస్తున్నారని తెలిపారు.లే అవుట్ పైన రిజర్వు ఫారెస్టు భూమి క్రింది స్థాయిలో గెడ్డలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బఫర్ జోన్ కింద స్థలం విడిచి పెట్టాలని కాని గెడ్డలు కన్పించకుండా లే-అవుట్ వేసెస్తున్నారని అన్నారు. మొత్తంగా లే ఆవుట్ లో అడుగడుగునా అక్రమాలే జరుగుతున్నాయని దీనిపై జిల్లా జాయింట్ కలెక్టర్ స్థాయిలో అధికారితో ధర్యాప్తు జరిపించాలని, అప్పటి వరకు లే ఆవట్ పనులు నిలుపుదల చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## నూతన ఎక్సైజ్ సీఐ రమేష్ రెడ్డి,ఎస్ఐగా ఇస్మాయిల్ బాధ్యతలు స్వీకరణ

**ఎమ్మిగనూరు,అక్టోబర్ 01 (నవభూమి):** ఎమ్మిగనూరు ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ నూతన సిఐ గా ఎ. రమేష్ రెడ్డి,ఎస్సై గా షేక్.ఇస్మాయిల్ బాధ్యతలు స్వీకరించారు.మరియు హెడ్ కానిస్టేబుల్స్ ఎన్ రాయుడు,గోపాల్,లింగ ప్రసాద్, కానిస్టేబుల్స్ ఇబ్రాయిల్, కరుణాకర్, నాగార్జున రెడ్డి, సుధాకర్ సూర్య ప్రకాష్ జీవమని రామలింగమ్మ లు బాధ్యతలు చేపట్టారు.మదనపల్లె నుండి సిఐ ఏ రమేష్ రెడ్డి ఎమ్మిగనూరు ఎక్సైజ్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఆదోని నుండి ఎస్సై ఇస్మాయిల్ ఎమ్మిగనూరు ఎక్సైజ్ స్టేషన్ బదిలీపై వచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ మద్యం పాలసీ దుకాణం కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎవరైనా ఉంటే ఈ నెల10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని,దరఖాస్తులు ఆఫ్ లైన్ లో స్వీకరించబడతాయని తెలిపారు. సమాచారం కవాలంటే ఎక్సైజ్ స్టేషన్ దగ్గరకొచ్చి వివరాలు తెలుకోవచ్చని తెలిపారు.అలాగే అక్రమ మద్యం,గుట్కా,గంజాయి రవాణాలను జరిపితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు.



# కొత్తపేటలో కల్తీ పెట్రోలు - వాహనదారుల గగ్గోలు

**కొత్త పేట, నవభూమి:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట నియోజకవర్గంలో కొన్ని బంకుల్లో విచ్చలవిడిగా పెట్రోల్ కల్తీ జరుగుతుందని వవాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. పెట్రోల్ కు అధికశాతం కిరోసిన్ కలిపి అమ్మేస్తు ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారు. కొంతమంది వాహనదారులు కిరోసిన్ వాసన వస్తుంది, ఇది అసలు పెట్రోలేనా అని అడిగితే , ఎక్కువ మాట్లాడవద్దని బెదిరిస్తున్నారంటూ వాహనదారులు వాపోతున్నారు. ఈ నియోజకవర్గంలో చాలా బంకుల్లో రీడింగ్ కి దొంగ సెన్సార్ లు అమర్చడం వల్ల అధికారులు గతంలో వాటిని సీజ్ చేశారు అయినా వారి ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదు. ఇక్కడ పెట్రోల్ కొట్టించుకున్న కొన్ని బైకుల్లోకి నీరు రావడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.నాసిరకం పెట్రోల్ వాడకం వల్ల వాహనాలు చెడిపోతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు బంక్ ల యాజమాన్యాలు పెట్రోల్ బంకుల్లో ప్రథమ చికిత్స కిట్లు, టాయిలెట్స్, ఎయిర్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ప్రజల అసౌకర్యాన్ని కలిగిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించి, క్వాలిటీ పెట్రోల్ అందేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# చీడికాడలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేసిన బీజేపి



**మాడుగుల అక్టోబర్ 2 నవభూమి** మాడుగుల నియోజక వర్గం చీడికాడ మండలం లోని కోణం పంచాయితీ కొండ్ల కొత్తూరు లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి సోమేశ్వర రావు ఆధ్వర్యం లో మంగళవారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాజ్యాంగం ప్రకారం ప్రతి ఆరు సంవత్సరాలకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.గతం లో ప్రపంచం లోనే 13 కోట్ల సభ్యులతో అతి పెద్ద పార్టీ గా గుర్తింపు పొందమని , ఇప్పుడు ఈ సంఖ్యను 20 కోట్లకు పెంచే లక్ష్యం తోనే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు నియోజక వర్గం ఇన్చార్జి మండల సంతోషి సుబ్బలక్ష్మి , మండల అధ్యక్షుడు పి.మురళీ , మండల సభ్యత్వ నమోదు ఇన్చార్జి చెరువురి శివాజీ రాజు , జిల్లా కార్యవర్గ సభ్యులు కొండబాబు , సీనియర్ నాయకురాలు కొల్లి లక్ష్మి , సింగంపల్లి రవణమ్మ , మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెకిముఖిలో భాష్యం విద్యార్థులకు ప్రధమ బహుమతి

**కొత్తపేట, నవభూమి:**జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి "చెకుముకి" టాలెంట్ టెస్ట్ లో కొత్తపేట భాష్యం విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు.గ్రూపు వారిగా జరిగిన ఈ పోటీల్లో సత్యవరపు మణికంఠ అభిరామ్ (10వ తరగతి),సత్యవరపు మణికంఠ ఆదిత్య (9వ తరగతి), యెలిశెట్టి బిందు వైష్ణవి (8వ తరగతి) అవార్డులు సాధించారు. మండలస్థాయి విజేతగా నిలిచిన భాష్యం స్కూల్ విద్యార్థులను జోనల్ ప్రిన్సిపల్ జె.శ్రీనివాస్ ,ప్రిన్సిపాల్ ఎమ్. లోకేశ్వరరావు,చాంప్స్ మేడం ఎన్.రమాజ్యోతి ,ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు



# మింగుడు పడని ముద్ద



**ఏలూరు –నవభూమి:** సామాన్యులపై మరో పిడుగు పడింది. ఇప్పటికే నిత్యావసరాలు, వంట నూనె, పప్పుల ధరలు పెరగడంతో ఉక్కిరిబిక్కిరి అవుతుండగా బియ్యం ధరలు షాక్ ఇస్తున్నాయి. ప్రస్తుతం సోనా మసూరి, హెచ్ఎంటీ, బి.పి.టి తదితర సన్నబియ్యం రకాల ధర కిలో రూ.60 నుంచి రూ.70 ఉంది. బియ్యం రేట్లు భారీగా పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో వరి సాగు తగ్గడంతో పాటు బాస్మతి యేతర బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేయడం కూడా ఒక కారణంగా తెలుస్తోంది. పారా బాయిల్డ్ బ్రౌన్‌రైస్‌పై ఎగుమతి సుంకాన్ని 20 నుంచి 10 శాతానికి తగ్గించడం ప్రభావం చూపనుంది. ప్రస్తుతం ఏ వస్తువు పట్టుకున్నా షాక్ కొట్టేలా ఉన్నాయి. పిల్లల చదువు లు, ఇంట్లో నిత్యావసర సరుకులు, ఇంటి కిరాయిలు, ఇతర ఖర్చులకు అరకొరగా సంపాదించే సామాన్యుడి జీతం నెల తిరిగే సరికే ఆవిరైపోతోంది. ఇక దినసరి కూలీ సంగతి సరే సరి. దీనికితోడు మునుపెన్నడూ లేని రీతిలో బియ్యం ధరలు అమాంతంగా పెరగడంతో బియ్యం కొనుగోలు చేయాలంటేనే సామాన్యులు హడలిపోతున్నారు. సన్న బియ్యం కొనేవారు ప్రస్తుతం ధరలు పెరగడంతో ఏం చేయాలో పాలుపోక రేషన్ బియ్యాన్నే తింటామంటూ నిట్టూరుస్తున్నారు. ధరలు పెరగడంతో నెలవారీ ఖర్చులు భారీగా పెరిగాయంటున్నారు. ప్రభుత్వం పెరిగిన ధరల ను తగ్గించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ధరల పెరుగుదల ఇలా..ప్రస్తుతం సోనామసూరి 25 కేజీల బస్తా నెంబరు వన్ రకం గత రెండునెలల క్రితం రూ.1250 ఉండగా, ఇప్పుడు రూ.1430కి చేరుకుంది. గత నెల కర్నూల్ సోనా 26 కేజీల బస్తా రూ.1130 ఉండగా, అది ఇప్పుడు రూ.1300లకు చేరింది. ఇలా బస్తాకు రూ.200కు పైగా పెరగడంతో ప్రస్తుతం సామాన్యులు దొడ్డు రకాలే కొనుగోలు చేస్తున్నారు. గతంలో హెచ్ ఎంటీ, సోనామసూరి రకాలు కొనేవారని, ఇప్పుడు దొడ్డురకాలు ఎక్కువగా అమ్మకాలు సాగుతున్నాయని వ్యాపా రులు అంటున్నారు. పలు రాష్ట్రాల్లో భారీవర్షాలతో పంటలు దెబ్బతినడం, సన్నాలు సాగు తగ్గడంతోనే బియ్యం రేట్లు పెరిగాయంటున్నారు. అక్టోబరులో పంట చేతికి వస్తే కాస్త రేట్లు తగ్గే అవకాశం ఉంటుందని వ్యాపారులు అంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో బి.పి.టి ధాన్యానికి డిమాండ్ పెరిగింది.ధరలు చూసి గుండె గుభేలుమంటోంది..మార్కెట్లో బియ్యం ధర చూస్తే గుండె గుభేలు మంటోంది. నెలరోజుల వ్యవధిలోనే అమాంతం పెరిగాయి. ఎప్పుడూలేని విధంగా అన్‌సీజన్‌లోనూ బియ్యం ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మేలో బి.పి.టి కేజీ రూ.45, హెచ్ఎంటీ రూ.54కి విక్రయించేవారు. ఇప్పుడు రూ.70ల నుంచి రూ.80లకు విక్రయిస్తున్నారు. ధరల పెరుగుదల వల్ల మాపై మోయలేని భారం పడుతుంది.మోయలేని భారం ఆకాశాన్ని అంటుతున్న ధరల వల్ల మోయలేని భారం పడుతోంది. చిన్న కుటుంబాలు నాణ్యత బియ్యం కొను గోలు చేయలేని పరిస్థితి నెలకొంది. నిత్యావసర వస్తువులు, ఆయిల్ ధరలు భారీగా పెరిగాయి. ఇప్పుడు బియ్యం ధరలకు రెక్కలు వచ్చా యి. ఇదే అదునుగా వ్యాపారులు మరింత పెంచేసి అమ్మకా లు సాగిస్తున్నారు. ధరలను ప్రభుత్వం నియంత్రించాలి.

# 'సక్షం' అంగన్‌వాడీ కేంద్రాల ప్రారంభం

**గుమ్మలక్ష్మీపురం:–నవభూమి:** అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఇస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సక్షం పథకంలో భాగంగా ఎంపికైన భద్రగిరి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సోమవారం ప్రారంభించారు. ఐసీడీఎస్ సీడీపీవో సుశీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొత్తాడ గౌరీశంకరరావు, ఎంపీడీవో సాల్మన్‌రాజ్, వైస్ సర్పంచ్ కొత్తకోట కిషోర్, సూపర్‌వైజర్ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి కిషోర్, యూనిట్ ఇన్‌చార్జి మహేశ్వర, చిన్న, ట్రైబుల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లోవరాజు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.పార్వతీపురం రూరల్: మహిళలు చైతన్యవంతులైతే ఆ ప్రాంతం, నియోజకవర్గం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. సక్షం పథకానికి ఎంపికైన పెద్దబొండపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు పెద్దబొండపల్లిలో కల్యాణ మండపం, వేంకటేశ్వర ఆలయం నిర్మాణం కోసం ప్రయత్నం చేసి విజయవంతం అయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు, సీడీపీవో శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు దేవిచంద్రమౌళి, పార్టీ నాయకులు ఫకీరునాయుడు, వై.చిన్నరామ్మూర్తినాయు డు, జి.చంద్రమౌళి, చౌక్కా అచ్యుత, ఎంపీటీసీ సూర్యకుమారి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.సాలూరు రూరల్: శివరాంపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని సక్షం అంగన్‌వాడీ కేంద్రంగా ప్రత్యేకంగా అభివృద్ధి చేయనున్నట్టు ఐసీడీఎస్ జిల్లా పీవో ఎంఎన్ రాణి తెలిపారు. ఆమె సోమవారం శివరాంపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని సక్షం అంగన్‌వాడీగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. సాలూరు మండలంలో 13 అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్ర నిధులతో ప్రత్యేకంగా సక్షం అంగన్‌వాడీ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సర్పంచ్ జరజాపు మోహనరావు, నోడల్ అధికారి రాజ్యలక్ష్మి, సీడీపీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.పాచిపెంట: సక్షం అంగన్‌వాడీ కేంద్రాలుగా పాచిపెంట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 14 సెంటర్లను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని స్థానిక సీడీపీవో బి.అనంతలక్ష్మి తెలిపారు. జార?ండ్‌లో అక్కడి గవర్నర్‌తో ప్రారంభించిన కార్యక్రమాన్ని సోమవారం కోస్టువలస అంగన్‌వాడీ కేంద్రం వద్ద అంగన్‌వాడీ పిల్లలు, తల్లిదండ్రులతో సహా టీవీ ద్వారా వీక్షించారు. మక్కువ మండలంలో 8 కేంద్రాలను, పాచిపెంటలో ఆరు కేంద్రాలను ఎంపిక చేసినట్టు చెప్పారు. ఎంపిక చేసిన అంగన్‌వాడీ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వ నిధులతో టీవీ, వాటర్‌ఫిల్టర్, కుర్చీలు, టేబుల్స్, ఫ్యాన్లు, తదితర సామగ్రి మంజూరయ్యాయని తెలిపారు.



## నూతన విద్యుత్ శాఖ ఇఇగా బాధ్యతల చేపట్టిన నాగేశ్వరరావు





**కందుకూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లా, నవభూమి :** కందుకూరు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా మల్లెల నాగేశ్వరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ డివిజన్ లో ఏఇ, ఏడిగా పని చేసిన అనుభవాలు ఉన్నాయని తిరిగి ఇక్కడికి అధికారిగా రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే వినియోగదారుల సమస్యలు నా దృష్టికి రాకుండానే ప్రతి సిబ్బంది అధికారుల సూచనలతో పరిష్కరించే విధంగా సహకరించాలని సూచించారు. అనంతరం డిఇఇలు విజయ్ బాబు, రాఘవేంద్ర, సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది, డివిజనల్ లోని అన్ని మండలాల అధికారులు సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా బహుజన యూనియన్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ పెయ్యాల సురేష్, డివిజనల్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు, సెక్రటరీ నాయక్, రాష్ట్ర నాయకులు లైన్ మేన్ మీరావలీ, బాలకృష్ణ, సాయి గణేష్, బ్రహ్మయ్య పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## డివిజన్‌లో విద్యుత్ సమస్యలు పరిష్కరించిన విద్యుత్ శాఖ ఈఈ వీరయ్య

### వీరయ్య సేవలు మరువలేనివి

### సిబ్బంది సహకారం మరువలేనిది



**కందుకూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లా, నవభూమి :** ఒక ఉన్నత స్థాయి అధికారి అయిన తన స్థాయి తగ్గించుకుని వినియోగదారుల వద్దకే వచ్చి సమస్యలు పరిష్కరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరయ్య ను ఎప్పటికీ మర్చిపోలేమని వినియోగదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కందకూరు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా వీరయ్య పని చేసి కనిగిరి కి బదిలి అయ్యారు. కందుకూరు నుండి బదిలి అయిన వీరయ్య డివిజన్ లోనే ఏడిఇ గా కొంత కాలం పని చేసి డిఇ గా ప్రమోషన్ మీద కందుకూరు డివిజన్ కే నియమితులైనారు. బాధ్యతలు చేపట్టిన రోజు నుండి తన పరధిలో వినియోగదారులకు అనేక సర్వీసులు అందించారు. సుమారు ఆరు సంవత్సరాల నుండి వినియోగదారుల సమస్యలతో పాటు కొన్ని వెనుక బడిన మండలాలను కూడా నాయకుల సహకారంతో అభివృద్ధి చేసారు. తన దృష్టికి తీసుకు వెళ్లిన ప్రతి సమస్యను వెంటనే సిబ్బంది చేత చేపించి పరిష్కరించి మేలు చేసినట్లు వినియోగదారులు మెచ్చుకుంటున్నారు. ఇటువంటి అధికారులు బదిలీ పై వెళ్తుంటే లోటుగా ఉన్నట్లుందని అన్నారు. త్వరితగతిన అనేకమైన బిల్లుల సమస్యలు పరిష్కరించినట్లు రైతులు ఆక్వా రైతులు కూడా పేర్కొన్నారు. ఇన్ని సంవత్సరాలు కందుకూరు డివిజన్ లో డిఇ గా పని చెయ్యడానికి ఏడిఇ లు, ఏఇలు అలాగే లైన్ ఇన్ స్పెక్టర్లు, లైన్ మేన్ లు సిబ్బంది కారణం. వారు చాలా చక్కగా సహకరించారు. వారు సహకరించకపోతే నేను చేయలేనని కాబట్టే రెండుసార్లు కంపెనీ స్థాయిలో ఉత్తమ అధికారిగా అవార్డు తీసుకున్నట్లు తెలిపారు. ఎవరైనపని విషయంలో నిర్లక్ష్యం చేస్తే కోపగించుకొనిన రోజు కూడా వారు నన్ను అర్థం చేసుకుని సహకరించారని ఈ సందర్భంగా అత్తింటి వీరయ్య అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నవరాత్రి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు




**మాడుగుల అక్టోబర్ 2 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో ఈ నెల 3 వ తేదీ నుంచి 12 వ తేది వరకు స్థానిక బస్టాండ్ ఆవరణ లో శ్రీ దుర్గాదేవి ఆలయం లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముందుగా అమ్మవారిని దర్శించుకునీ , నవరాత్రి ఉత్సవాల గోడ పత్రికను మంగళవారం ఆవిష్కరించారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాల ను ఘనంగా నిర్వహించాలని కమిటీ ప్రెసిడెంట్ కి సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరిలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి: మండల వ్యవసాయ అధికారి



**మాడుగుల అక్టోబర్ 2 నవభూమి** మాడుగుల మండలం లోని వీరణరాయణం , గోటివాడ అగ్రహారం గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యం లో పొలంబడి కార్యక్రమం నిర్వహించి వరి పొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి స్థానిక రైతులతో మాట్లాడుతూ వరి లో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి పంట లో పాము పొడ తెగులు ఆశిస్తునందున సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి పంట కు తెగులు సోకడాన్ని గమనించి వాటి నివారణకు సస్యరక్షణ ప్రోపికొనజల్ మందును పిచికారి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన వన అధికారి భాను పుష్ప లీలావతి వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి వద్ద రోడ్డు ప్రమాదం..ఒకరికి తీవ్ర గాయాలు



**మేదరమెట్ల, అక్టోబర్ 1( నవభూమి)** మేదరమెట్ల జాతీయ రహదారి వద్ద మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మార్టూరు నుంచి శిల్పాల లోడుతో చెన్నై వెళుతున్న లారీ మేదరమెట్ల దగ్గరకు వచ్చేసరికి ముందు వెళుతున్న లారీని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వెనక లారీలో ఉన్న క్లీనర్ ప్రభాకర్ కు తీవ్ర గాయాలు, డ్రైవర్ కుమార్ కు స్వల్ప గాయాలు కావడంతో వారిని 108 లో ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. హైవే పోలీసులు వెంకటరామయ్య, రాజాలు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. సకాలంలో ట్రాఫిక్ ను క్లియర్ చేయటం పట్ల పలువురు ప్రయాణికులు హైవే పోలీసులు వెంకటరామయ్య, రాజా లకు అభినందనలు తెలిపారు.

## దాతల సహకారం అభినందనీయం.. ఆలయ ఈవో తిమ్మా నాయుడు




**అద్దంకి, అక్టోబర్ 1 ( నవ భూమి )** సింగరకొండ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖమండపం నిర్మాణానికి అద్దంకి చెందిన వెంకటేశ్వరరావు మంగళవారం ఆలయ ఈవో తిమ్మానాయుడుకు 100,116 రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందించిన వెంకటేశ్వరరావుకు ఈవో కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని ఆయన కొనియాడారు.

## రోడ్లపై బైకులతో స్టంట్‌లు చేస్తే కఠిన చర్యలు



**కడప –నవభూమి:** లైసెన్సులు లేకుండా, మైనార్టీ తీరకుండా రోడ్లపై వాహనాలు తెచ్చి వేగంగా తిరుగుతూ, స్టంట్‌లు వే స్తూ ఎదుటి వారికి ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి తల్లిదండ్రులపై కూడా చర్యలు తప్పవని కడప ఇనచార్జ్ డీఎ స్పీ రమాకాంత తీవ్రంగా హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో యు వత రోడ్లపై ద్విచక్ర వాహనాల స్టంట్‌లు ఎక్కువగా చేస్తున్నారని, అమ్మాయిలు కనబడగానే వారి ముందు ఫోజ్‌లు కొడుతూ బండిని ఇంకా పైకి ఎత్తి లేపుతూ స్పీడ్‌గా వాహనాలు నడుపుతున్నారన్నారు. రోడ్ల పై స్టంట్‌లు వేస్తూ పోలీసులకు పట్టుబడితే బండిని సీజ్ కూడా చేస్తామని హెచ్చరించారు. కడప రిమ్స్ పోలీసుస్టేషనలో సోమవా రం రోడ్లపై బైకులతో పలురకాల స్టంట్‌లు వేస్తూ విన్యాసాలు చే స్తున్న యువకులను అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై ఇలా స్టం ట్‌లు చేయడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు ప్రమాదమని, అంతేకాక ఎదుటి వారికి కూడా ప్రమాదాలు తెచ్చి పెడతారని అన్నారు. అంతేకాక అదృష్టం బాగుండి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నా వికలాంగులుగా మారి దుర్భర జీవితం అనుభవించాల్సి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పిల్లలను అతి గారాభం చేసి మైనార్టీ తీరకుండానే వారికి ద్విచక్రవాహనాలను కొనివ్వకూడదన్నారు. ఇందులో తల్లిదండ్రుల తప్పు కూడా ఉందన్నారు. పెద్దలు కూడా ట్రాఫిక్‌పై అవగాహన లేకపోవడంతో ఇష్టానుసారంగా బండ్లు నడుపుతున్నారని ఇది మంచి పద్ధతికాదన్నారు. పద్ధతులు మార్చుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని లేదంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## నేతన్న నేస్తం పథకం అమలు చేయూలి: అవ్వారు

**కడప (మారుతీనగర్), నవభూమి:** చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం తిరిగి అమలు చేయాలని చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అవ్వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అయినా అర్హులైన ప్రతి కుటుంబానికి నేతన్న నేస్తం పథకాన్ని తప్పక వర్తించే లా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప లు పార్టీల, ప్రజాసంఘాల నాయకులు జె.వి.రమణ, సంగటి మనోహర్, వై.ఎం. ప్రతాపరెడ్డి, పి.వి.రమణ, బి.సి. గంగులు, శ్రీరామ్‌దాస్ ఆంజనేయులు, చెన్నారామయ్య, గున్నా జయరాములు, మల్లయ్య, జి. రామచంద్ర, తదితరులతో పాటుగా పలువురు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన





**ఇంకొల్లు, ఉమ్మడి ప్రకాశం జిల్లా, అక్టోబరు 1, నవభూమి :** స్థానిక జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు సోమవారం పలు విషయాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇంకొల్లు సిఐ రవణయ్య, చీరాల డిప్యూటీ డిఇఓ ఏ శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్వహించడం విద్యార్థులకు ఎంతో మేలు జరిగిందని హెచ్ ఎం అన్నారు. ఈ సందర్భంగా సిఐ రవణయ్య మాట్లాడుతూ విద్యార్థులు అన్ని విషయాలలో ఎంతో మెళకువలు కలిగి వుండాలని సూచించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాలు ద్వారా తక్కువ వయసులో అనేకమంది విద్యార్థులు అవగాహన లేక పాడవుతున్నారని తెలిపారు. ఇలాంటి చెడు అలవాట్లు వల్ల జీవితాలే నాశనం అవుతున్నాయని ఆయన వివరించారు. గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్ గురించి డిప్యూటీ డిఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ఒకరిపై మరొకరు ఆప్యాయత కలిగి వుండాలి గానీ ర్యాగింగ్ రూపంలో శిక్షించుకునే విధంగా వుండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ టీచింగ్ స్టాఫ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ మద్యం వ్యాపారస్థులపై దాడి-బాటిల్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ఇంకొల్లు, ఉమ్మడి ప్రకాశం జిల్లా, అక్టోబరు 1, నవభూమి :** అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తులపై పోలీసులు దాడి చేసి మద్యం బాటిల్స్ స్వాదీనం చేసుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు.ఇంకొల్లు ఎస్.ఐ జి. సురేష్ కు అందిన సమాచారం మేరకు గ్రామంలోని కొణికి రోడ్డులో ఉన్న లారీ యూనియన్ ఆఫీసు వద్ద ముగ్గురు వ్యక్తులు మద్యం అమ్ముతుండగా దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుండి 49 బాటిల్స్ ఉన్నట్లు గుర్తించి స్వాదీనం చేసుకున్నారు. మద్యం బాటిల్స్ విషయంలో షాపులో పని చేసే ఇద్దరిపై అనుమానం ఉండటంతో వారిపై కేసు నమోదు చేసారు. మండలంలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్న వ్యక్తుల గురించి సమాచారం ఇస్తే ?సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# కోనసీమ అభివృద్ధి ప్రదాత జిఎంసి బాలయోగి జయంతి: పలువురు నేతల నివాళి





**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముద్దుబిడ్డ లోక్ సభస్పీకర్ గంటి మోహనచంద్ర బాలయోగి 73వ ఉప్పలగుప్తం బాలయోగి సముదాయం నందు మండల టిడిపి అధ్యక్షుడు అరిగిన వెంకట ముసలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు నాయకులు మాట్లాడుతూ కోనసీమ పచ్చని తోరణానికి మారుపేరు జిఎంసి బాలయోగి, ఎదురులంక బ్రిడ్జి జిఎంసి బాలయోగి ఆదర్శం అని, కోనసీమ కొబ్బరి చెట్లు పరిశ్రమలు రాటానికి ఎంతో కృషి చేశారని, ఓఎన్జిసి సంస్థలు, కృషి,కోటిపల్లి నరసాపురం ఆయన సాధనలో త్వరలో రైలు కుత ఇనబడుతుందని, కార్యకర్తలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ చైర్మన్ నిమ్మకాయల సూరిబాబు, అంబేద్కర్ కోనసీమ రైస్ మిల్ అసోసియేషన్, దేశం శెట్టి లక్ష్మీనారాయణ, అయితా బత్తుల వెంకటకృష్ణ, చిక్కం పెద్దబ్బులు, తెలుగుదేశం సర్పంచులు చిక్కం పెదబాబు, నల్ల వెంకటేశ్వరావు,ఆకేటి బాబులు, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, గొలకోటి సత్తిరాజు, బూసి బుజ్జిదొర, పెయ్యల దుర్గారావు, రవణం మధు, అడబాల సత్యనారాయణ, చిక్కం సూర్యమోహన్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, అమలాపురం నియోజకవర్గం మహిళ నాయకురాలు నిమ్మకాయల పద్మావతి, మధుర నరసింహమూర్తి, వంగలపూడి నరసింహమూర్తి, సలాది శ్రీనివాసరావు,గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కా సు, లంకే శ్రీనివాస్, నిమ్మకాయ సూర్య ప్రకాష్, చిక్కం వెంకటకృష్ణ, చీకట్ల యేసు, ఎం. బుజ్జి, ఆకుల సత్యనారాయణ,కాగిత సత్యనారాయణ,అచ్చయ్య గారి శీను, ధోని పార్టీ అశోక్, మధుర ప్రతాప్, చప్పుడి కిరణ్, నూకల వేణు, తాళ్ల శ్రీనివాసరావు, కొంచె మోహన్, రాయి శివ, గాలి దేవర రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

# మా జీవన ఉపాధి అవకాశాలు కల్పించండి: కుటమి ప్రభుత్వానికి డిమాండ్

**ఉప్పలగుప్తం (నవభూమి)** గత ఐదు సంవత్సరాల నుండి వైన్ షాపులో ఉద్యోగం చేసుకుంటూ కుటుంబ జీవన ఉపాధి కొనసాగిస్తున్నాం అయితే మాకు తెలుగుదేశం జనసేన కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత మా జీవనోపాధి తొలగిస్తారని. సూచనలు కనిపిస్తున్నాయి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని శాఖలో మాకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉప్పలగుప్తం మండలం వైన్ షాప్ ఉద్యోగస్తులు మంగళవారం నిరసనకు దిగి మా కుటుంబాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పేయ్యిల అనిల్, నిమ్మకాయ సురేష్, కట్ట బాబి, అయితా బత్తులధర్మరాజు, యు. ఆనంద్ కటారి శివశంకర తదితరులు పాల్గొన్నారు



# ఫించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు



**మాడుగుల అక్టోబర్ 2 నవభూమి** మాడుగుల మండలం లోని ఎమ్.గదబూరు గ్రామం లో 1 వ తేదీ సందర్భంగా ఫించన్ లబ్ధి దారులకు ఫించన్ పంపిణీ చేశారు.ఈ ఫించన్ పంపిణీ కార్యక్రమం లో నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.ఈ ఫించన్ పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులు అయిన లబ్ధిదారులకు ఫించన్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామం లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫించన్ అందుతుందని తెలిపారు.అలాగే అర్హులైన కొత్తవారికి కూడా ఫించన్ కు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పల రాజు , టీడీపీ పట్టణ అధ్యక్షుడు రంజిత్ వర్మ , టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం 11 గంటలకే నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తిచేసిన సిబ్బందిని అభినందించిన వేములపల్లి

**హనుమాన్ జంక్షన్, నవభూమి :** బాపులపాడు మండలంలోని వేలేరు గ్రామంలోని మొత్తం 590 పెంచన్లు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మంగళవారం తెల్లవారుజామున 5:30 నిమిషాలకు ప్రారంభించి ఉదయం 11 గంటలకే నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తిచేసిన సిబ్బందిని రాష్ట్ర రైతు కార్యదర్శి తెలుగుదేశం సీనియర్ నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు అభినందించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన శ్రీకాకుళపు అన్నమ్మ అనారోగ్యంతో విజయవాడ హాస్పిటల్ ఉండగా సచివాలయం వెల్ఫేర్ ఆఫీసర్ కొడాలి దివ్య విజయవాడకు వెళ్లి అన్నమ్మకు వృధాప్య పెన్షన్ అందజేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ వేములపల్లి మాట్లాడుతూ గ్రామస్తులు ఏ పని మీద అయినా తమ వద్దకు వచ్చిన వారిపట్ల బాధ్యతగా ఉంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాజా సురేష్, గ్రామ పెద్దలు ఆవిర్నేని సత్యనారాయణ, వల్లూరి రాధాకృష్ణ, దేసిన రాంబాబు, శ్రీకాకుళపు భరత్, పల్లగాని దమయంతి, ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ, వీరంకి సత్యవతి, పల్లగాని రంగమ్మ, ఎస్. చిట్టిమ్మ మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



